ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.27.04.2025 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి బాధిత కుటుంబాలకు పూర్తి న్యాయం చేస్తామని, దాడికి కారకులైన వారికి, కుట్రదారులకు కఠినంగా సమాధానం చెబుతామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.
2. మన దేశం ప్రపంచ అంతరిక్ష శక్తిగా మారిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ రోజు ఆకాశవాణి ద్వారా ప్రసారమైన మన్ కీ బాత్ ప్రసంగంలో చెప్పారు.
3. ప్రపంచ ఉగ్రవాదం ముప్పుకు పహల్గాం దాడి మరో హెచ్చరిక అని అమెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ డైరెక్టర్ కష్ పటేల్ తెలిపారు.
4. జాతీయ ధర్యాప్తు సంస్థ ఎన్ఐఏ పహల్గాం ఉగ్రదాడి కేసు ధర్యాప్తును ప్రారంభించింది.

--------------------------------

**PM MANN KI BAAT**

పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడి దేశంలోని ప్రతి పౌరుడిని కలచివేసిందని, ఈ దాడి ఉగ్రవాదాన్ని పోషించే వారి నిస్పృహను, పిరికితనాన్ని తెలియజేస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు ఆకాశవాణి మన్ కీ బాత్ కార్యక్రమంలో మాట్లాడుతూ... ఉగ్రవాద సవాలును ఎదుర్కొనేందుకు మన

సంకల్పాన్ని బలోపేతం చేసుకోవాలని, దేశ ప్రజల ఐక్యత, సంఘీభావం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే యుద్ధంలో అతిపెద్ద బలాలని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు పూర్తి న్యాయం చేస్తామని, దాడికి కారకులైన వారికి, కుట్రదారులకు కఠినంగా సమాధానం చెబుతామని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

**---------- BYTE – 1 -----------**

ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ కస్తూరిరంగన్ మృతి దేశానికి తీరని లోటని, సైన్స్, విద్యారంగం, భారతదేశ అంతరిక్ష కార్యక్రమాలను కొత్త శిఖరాలకు తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని ప్రధానమంత్రి అన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రూపొందించడంలో డాక్టర్ కస్తూరిరంగన్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.

**---------- BYTE – 2 -----------**

ఈ ఏప్రిల్ నెలతో ఆర్యభట్ట ఉపగ్రహాన్ని ప్రయోగించి 50 ఏళ్లు పూర్తయిందని, నేడు భారతదేశం ప్రపంచ అంతరిక్ష శక్తిగా మారిందని నరేంద్రమోదీ అన్నారు. ప్రపంచంలోని చాలా దేశాలు తమ ఉపగ్రహాలు, అంతరిక్ష యాత్రల కోసం ఇస్రో సహాయం తీసుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇప్పుడు భారతదేశం అంతరిక్షంలో ప్రైవేటు రంగానికి కూడా అవకాశాలు కల్పిస్తోందని, నేడు దేశంలో 375 పైగా స్పేస్ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని తెలిపారు.

**---------- BYTE – 3 --------**

వరదలు, తుఫానులు, కొండచరియలు విరిగిపడటం, సునామీ, అడవి మంటలు, హిమపాతం, తుఫాను లేదా మెరుపు వంటి విపత్తులపై ముందస్తు సమాచారం అందించడానికి జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఇప్పుడు సచేత్ యాప్ ను

అందుబాటులోకి తెచ్చిందని, మొబైల్‌లోని ఈ యాప్ ద్వారా వాతావరణ శాఖ తాజా సూచనలను కూడా పొందవచ్చని, 'సచేత్ యాప్' ప్రాంతీయ భాషల్లో కూడా చాలా సమాచారాన్ని అందిస్తుందని తెలిపారు.

---------- **BYTE – 4** -----------

గత నెలలో భారీ భూకంపంతో అతలాకుతలం అయిన మయన్మార్ కు భారత్ ఆపరేషన్ బ్రహ్మ ద్వారా ఆపన్నహస్తం అందించిందని, అక్కడ భారత బృందం ఒక ఆసుపత్రిని కూడా ఏర్పాటు చేసి క్షతగాత్రులకు వైద్యసహాయం అందించిందని ప్రధాని తెలిపారు. సంక్షోభ సమయాల్లో ప్రపంచ స్నేహితుడిగా భారతదేశ సంసిద్ధత, మానవత్వం పట్ల నిబద్ధత గుర్తింపుగా మారుతోందని అన్నారు.

---------- **BYTE – 5** -----------

పుట్టుకతో గుండె జబ్బులతో బాధపడుతున్న పిల్లలను చికిత్స కోసం భారతదేశానికి పంపడానికి ఇథియోపియాలో నివసిస్తున్న భారతీయులు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమని ప్రధానమంత్రి అన్నారు.

---------- **BYTE – 6** -----------

రేబిస్, టెటనస్, హెపటైటిస్ బి, ఇన్‌ఫ్లుయెంజా వంటి ప్రమాదకరమైన వ్యాధులను నివారించడానికి ఉపయోగపడే వ్యాక్సిన్‌ను కొద్ది రోజుల కిందట ఆఫ్ఘనిస్తాన్ ప్రజల కోసం భారతదేశం పెద్ద మొత్తంలో పంపిన విషయాన్ని ప్రధానమంత్రి ప్రస్తావించారు.

ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం ప్రారంభించి జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటికి ఏడాది పూర్తవుతుందని, ఈ ఒక్క ఏడాదిలోనే దేశవ్యాప్తంగా

140 కోట్ల మొక్కలను అమ్మ పేరిట నాటారని ప్రధానమంత్రి తెలిపారు.దేశం వెలుపల ఉన్న ప్రజలు కూడా ఈ ప్రచారానికి స్పందిస్తున్నారని పేర్కొన్నారు.

**---------- BYTE – 7 -----------**

**NSD**

----------------------------

**KASH PATEL-PAHALGAM**

జమ్ము కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి బాధితులకు అమెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ డైరెక్టర్ కష్ పటేల్ సంతాపం తెలిపారు. భారత ప్రభుత్వానికి అమెరికా పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదం ముప్పుకు పహల్గాం దాడి మరో హెచ్చరికా అని పటేల్ సామాజిక మాధ్యమంలో తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో టెలీఫోన్ ద్వారా ముచ్చటించారు. ఉగ్రదాడిని ట్రంప్ ఖండిస్తూ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. హేయమైన ఈ దాడి బాధ్యులను న్యాయస్థానంలో నిలిపేందుకు భారత్ కు పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు.

**NSD**

----------------------------

**NIA PAHALGAM ATTACK**

హోం శాఖ ఆదేశాల మేరకు జాతీయ ధర్యాప్తు సంస్థ ఎన్ఐఏ పహల్గాం ఉగ్రదాడి కేసు ధర్యాప్తును ప్రారంభించింది. బుధవారం నుంచి ఉగ్రదాడి స్థలంలో ఉన్న ఎన్ఐఏ బృందం సాక్ష్యాల సేకరణ ఉధృతం చేసింది. ఉగ్రవాద వ్యతిరేక సంస్థలోని

ఒక ఐజీ, డీఐజీ, ఎస్పీతో కూడిన బృందం బైసరన్ లోయలో దాడికి ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలను పరిశీలిస్తున్నారు. కశ్మీర్ లో జరిగిన అత్యంత దారుణమైన దాడులకు దారితీసిన పరిస్థితులను గురించి ధర్యాప్తు సంస్థ అధికారులు ప్రత్యక్ష సాక్షుల నుంచి సవివరంగా సేకరిస్తున్నారు. ఉగ్రవాదులు ఘటన స్థలంలోకి ఎలా వచ్చారనే విషయాన్ని నిర్ధారణ చేసుకునేందుకు జాతీయ ధర్యాప్తు సంస్థ ఆ ప్రాంత ప్రవేశ నిష్క్రమణ ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. దేశాన్ని కుదిపివేసిన దాడి వెనుక ఉగ్రవాదుల కుట్రను బహిర్గతం చేసేందుకు అవసరమైన ఆధారాలను సేకరించేందుకు ధర్యాప్తు సంస్థ ఫోరెన్సిక్ తదితర నిపుణుల సహకారం తీసుకుంటున్నది.

**NSD**

----------------------------

**VISHNU** **DP I**
**27.4.25**
**NIA PAHALGAM ATTACK**

National Investigation Agency, NIA has begun the process of formally taking over the Pahalgam terror attack case following orders from the Home Ministry. NIA teams, which have been camping at the terror attack site since Wednesday, have intensified the search for evidence.

NIA said in a statement that the teams, overseen by an IG, a DIG and an SP from the anti-terror agency, are examining the eyewitnesses who had seen the attack unfold at the Baisaran valley. The eyewitnesses are being questioned in minute detail to piece together the sequence of events that led to one of the worst terror attacks in Kashmir.

The entry and exit points are being closely scrutinised by the NIA teams for clues to the modus operandi of the terrorists. The teams, aided by forensic and other experts, are checking the entire area thoroughly for evidence to expose the terror conspiracy that led to the attack that has shocked the nation.

**Suparna/1014 hrs**

**MK** **MP-II** **27.04.2025**

**KASH PATEL-PAHALGAM**

Federal Bureau of Investigation Director Kash Patel expressed his condolences to the victims of the recent terror attack in Pahalgam, Jammu and Kashmir. He reiterated the full support of the United States for the Indian government. In a social media post, Mr Patel emphasised that the Pahalgam attack serves as a stark reminder of the ongoing global threat posed by terrorism.

Earlier, US President Donald Trump held a telephonic conversation with Prime Minister Narendra Modi on Wednesday and offered his condolences at the loss of lives in the terror attack. Trump condemned the terror attack in Pahalgam and expressed full support to India to bring to justice the perpetrators of this heinous attack.

**MANIK/NET/0756 HRS**